ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.


ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 265 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 31 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

# మన్మోహన్‌కు శాసనసభ ఘన నివాళి

### భారతరత్న ఇవ్వాలంటూ ప్రత్యేక తీర్మానం
### ఆర్థిక రూపశిల్పి అని కొనియాడిన సీఎం రేవంత్
### మన్మోహన్ దేశ గతిని మార్చిన నేత అని మంత్రుల కితాబు



**హైదరాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత ఉదయం):** దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘనంగా నివాళి అర్పించింది. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆయన సేవలను కొనియాడుతూ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు. మన్మోహన్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. మన్మోహన్ మృతి నేపథ్యంలో తెలంగాణశాసనసభ ప్రత్యేక సమావేశంలో ఆయన సంతాప తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారని చెప్పారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. 1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన ఊపిరిలూదారని సీఎం వివరించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా తెలంగాణ ఏర్పడింది. మన్మోహన్ సింగ్ ఎల్‌పీజీ విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలిపారు. 2004-14 మధ్య ప్రధానిగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. ఉపాధిహామీ, ఆర్టీఐ, ఎన్‌హెచ్ఆర్ఎంను ప్రారంభించారు. ఆర్థిక స్థితిగతులు మార్చే నిర్మాణాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని సిఎం అన్నారు. సామాజిక విప్లవ కార్యక్రమమైన ఆధార్‌ను మన్మోహన్ ప్రారంభించారు. సరళీకృత ఆర్థిక విధానాలు తెచ్చి ప్రపంచంతో పోటీపడేలా పునాది వేశారు. ఆయన సేవలు భావితరాలు గుర్తుంచుకోవాలి. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఈ సభ తీర్మానం చేస్తోంది. ప్రపంచం గర్వించదగ్గ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు. ఆయన నీతి, నిజాయతీ, నిబద్ధత కలిగిన నేత. జీవితాన్ని దేశానికి

..మిగతా 2లో



### న్యూ ఇయర్ వేడుకలకు
# పటిష్ట ఏర్పాట్లు


### సైబరాబాద్ పరిధిలో ఫ్లై ఓవర్ల మూసివేత
### డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు యథాతథం
### అర్ధరాత్రి వరకు మెట్రో రైల్ సర్వీసులు

**హైదరాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత ఉదయం):** ఆంగ్ల నూతన సంవత్సరాది మరికొన్ని గంటల్లో రానుంది. ఈ క్రమంలో ప్రపంచమంతా వేడుకలకు సిద్ధం అవుతుంది. న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ఆంక్షలు విధించారు. డిసెంబరు 31 రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఐటీ కారిడార్‌లో ఫ్లై వర్లను మూసివేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఓఆర్ఆర్‌పై భారీ వాహనాలు, ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనాలను మాత్రమే అనుమతిస్తామన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. సిగ్నల్ జంపింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతారని చెప్పారు. మద్యం సేవించిన వారికి పబ్‌లు, బార్ల యాజమానులు ప్రైవేటు వాహనాలు, డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని పోలీసులు సూచించారు. న్యూఇయర్ వేడుకల దృష్ట్యా డిసెంబరు 31న రాత్రి ఉచిత ప్రయాణ

..మిగతా 2లో

# హైదరాబాద్‌లో సత్య నాదెళ్ల

### మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం రేవంత్
### ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులకు వినతి




**హైదరాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత ఉదయం):** తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని మైక్రోసాఫ్ట్ సిఇవో సత్య నాదెళ్లను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. సత్య నాదెళ్లను ఆయన నివాసంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ ప్రతిపాదనలు.. ఏఐ సిటీలో ఆర్‌అండ్‌డీ ఏర్పాటుకు సహకారంపై చర్చించారు. క్లౌడ్ కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చర్చిస్తూ.. క్లౌడ్ కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కీలక పాత్ర పోషించాలని సీఎం కోరారు. ఓపెన్ ఏఐ నుంచి ఉచిత క్రెడిట్ ఇవ్వాలని మైక్రోసాఫ్ట్ సీఈవోకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నాలుగు డేటా సెంటర్లు, హైదరాబాద్ కేంద్రంగా విస్తరణ తదితర అంశాలపై సీఎం చర్చించారు. ఐటి సెక్రటరీ జయేష్ రంజన్ కూడా వీరివెంట సీఈవో

..మిగతా 2లో

# మహా కుంభమేళాకు భారీ ఏర్పాట్లు

### 160,000 టెంట్లు, 150,000 టాయిలెట్లు, 1250 కిలోమీటర్ల పైపులైన్



**మహాకుంభ్‌నగర్, డిసెంబర్ 30 (ప్రభాత ఉదయం):** జనవరి 13వ తేదీ నుంచి ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభ మేళా జరగనున్నది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. గంగా, యమునా, సరస్వతీ నదీ సంగమ ప్రదేశంలో జరిగే మహాకుంభ్‌కు లక్షల సంఖ్యలో జనం హాజరుకానున్నారు. పుణ్య స్నానాల కోసం వచ్చే భక్తులకు భారీ ఏర్పాట్లు చేశారు. రోడ్లు వెడల్పు చేసి, ఘాట్లను సమం చేసి, నది వద్ద టెంట్లు ఏర్పాటు చేసే అంశంలో కార్మికులు ఓ సైన్యంలా

..మిగతా 2లో



### కాశ్మీర్‌ను కప్పేసిన
# మంచు దుప్పటి

### యూనివర్సిటీ పరీక్షలు వాయిదా

**శ్రీనగర్, డిసెంబర్ 30 (ప్రభాత ఉదయం):** కాశ్మీర్‌లో హిమపాతం కారణంగా భారీగా మంచు కురుస్తోంది. దీంతో అక్కడి ప్రభుత్వం పరీక్షలను రద్దు చేసింది. డిసెంబర్ 30న జరగాల్సిన కాశ్మీర్ యూనివర్సిటీ పరీక్షలన్నీ వాయిదా పడ్డాయి. కాశ్మీర్‌లోని చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో విపరీతమైన మంచు కురుస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ మజిద్ జమాన్ తెలిపారు. పరీక్షలను సకాలంలో నిర్వహిస్తామన్నారు. వాయిదా పడిన పరీక్షలకు కొత్త తేదీలు విడిగా జారీ చేయబడతాయన్నారు. కొత్త సంవత్సరానికి ముందు జమ్మూ కశ్మీర్‌లో మంచు భారీగా కురుస్తోంది. ఈ ప్రభావం జనవరి 1, 2 తేదీల్లో కూడా ఉంటుందని, కొన్ని కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వెదర్ రిపోర్ట్ అధికారులు ప్రకటించారు. ఆ తర్వాత జనవరి 3, 6 తేదీల మధ్య కశ్మీర్ డివిజన్‌లోని కొన్ని ప్రాంతాలలో భారీ హిమపాతం ఉండవచ్చని వెల్లడిరచారు. దీంతో జమ్మూ డివిజన్‌లోని అనేక ప్రాంతాలు కూడా ప్రభావితం కానున్నాయి. వాతావరణం అధ్వాన్నంగా ఉన్న నేపథ్యంలో ఆదివారం అనేక ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హిమపాతం కురిసింది. ఆ క్రమంలో మంచు తొలగింపు తర్వాత రెండో రోజు జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి. దీంతోపాటు దారిలో నిలిచిన వాహనాలను గమ్యస్థానం వైపు పంపించారు. బనిహాల్, ఖాజిగుండ్ మధ్య రోడ్లు జారడం కారణంగా, డ్రైవర్లు నెమ్మదిగా

..మిగతా 2లో

### రైతుబంధు ఇవ్వాలన్న కనీస సోయి
# కాంగ్రెస్‌కు లేదు

### రైతు కూలీలకు సాయం చేస్తానని మాట మార్చిండ్రు
### రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువు
### ప్రతీ ఐదు గంటలకొక మహిళ కిడ్నాప్
### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత ఉదయం):** రైతుబంధు ఇవ్వాలన్న సోయి ప్రభుత్వానికి లేదని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ప్రజలను కన్నబిడ్డలను చూసుకున్నట్లుగా చూసుకున్నారని తెలిపారు. కానీ, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని.. రైతుబంధు ఇవ్వాలన్న సోయి ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు. రైతు కూలీలకు కూడా సాయం చేస్తామన్న ప్రభుత్వం.. ఇప్పటికీ ఏం చేయలేదన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని.. రాష్ట్రంలో ప్రతీ మూడు గంటలకు మహిళలపై ఒక అత్యాచారం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతీ ఐదు గంటలకు ఒక మహిళా కిడ్నాప్ అవుతోందని.. మహిళా భద్రత కోసం కేసీఆర్ షీటీమ్స్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు పోలీసులు కాంగ్రెస్ నేతలు చుట్టూ తిరగడం తప్పా.. ఏం చేయడం లేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో పోలీసులు పీపుల్స్ ఫ్రెండ్లీగా ఉండేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ఫ్రెండ్లీ పోలీసింగ్ జరుగుతోందని

..మిగతా 2లో



2

# దేశ ఆర్థిక వ్యవస్థకు దశ, దిశ చూపిన దార్శనికుడు

### మన్మోహన్‌కు నివాళి కార్యక్రమంలో హరీష్ రావు
### స్కిల్ వర్సిటీకి పివి పేరు పెట్టాలని డిమాండ్



# సీఆర్పీలను రెగ్యులరైజ్ చేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30(ప్రభాత ఉదయం): విద్యాశాఖలో పని చేస్తున్న సీఆర్పీ(క్లస్టర్ రిసోర్స్ పర్సన్)లను రెగ్యులరైజ్ చేయాలని సీఆర్పీలు డిమాండ్ చేశారు. సీఆర్పీలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ... సోమవారం అసెంబ్లీ ముట్టడి చేస్తారన్నా అనుమానంతో పోలీసులు సీఆర్పీలను ముందస్తు అరెస్టులు చేశారు. ఇందులో భాగంగా కేటిదొడ్డి విద్యాశాఖలో పని చేస్తున్న సీఆర్పీలు యుగంధర్, పాపయ్య, పీఈటి రవిలను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి.శ్రీనివాసులు వారిని విచారించి వదిలివేశారు. అనంతరం సీఆర్పీలు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వం నూతన విద్యా విధానాలు అమలు చేస్తోందని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తోందన్నారు. అయితే క్షేత్రస్థాయిలో కీలకమైన విధులు నిర్వర్తిస్తున్న సీఆర్పీల సమస్యలను పట్టించుకోవడం లేదని, పదేళ్లుగా విధుల్లో ఉన్నా ఉద్యోగ భద్రత లేకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు. అర్హతలు ఉన్నా ఉద్యోగ భద్రత కల్పించడం లేదు అనీ, వెంటనే సీఆర్పీలను రెగ్యులర్ చేసి, స్కూల్ అసిస్టెంట్ స్థాయిలో పేస్కేల్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.




ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

# మత్తు పదార్థాలపై శిక్షణ కార్యక్రమం

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30(ప్రభాత ఉదయం)మాదకద్రవ్యాల, మద్యపానం దుర్వినియోగం, నివారణ అనే అంశాలపై ఎస్ ఎల్ సి ఏ కోఆర్డినేటర్ శ్రీపాద సుధాకర్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా సంక్షేమ అధికారి డి.సునంద ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఐడిఓ సి లోని జిల్లా కాన్ఫరెన్స్ హాల్ నందు రాష్ట్ర స్థాయి కోఆర్డినేటింగ్ ఏజెన్సీ న్యూ హోప్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల పై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. యువతలో మత్తుపదార్థాల వాడకం ఎక్కువైందని, దీన్ని తగ్గించడానికి మాస్టర్ వాలంటీర్లు( నషాముక్త భారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా) స్వచ్ఛందంగా పనిచేయాలని అన్నారు. మత్తుకు బానిసలు అయిన వారిని డి అడిక్షన్ కేంద్రాల్లో చేర్పించాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లు వెంకటేశ్వరి, సుజాత కమ్యూనిటీ ఎడ్యుకేటర్ కృష్ణయ్య, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు

# పీఆర్టీయు టిఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30(ప్రభాత ఉదయం)పీఆర్టీయు టిఎస్ నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించి, సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని ధరూర్ పీఆర్టీయు టిఎస్ మండలాధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. పీఆర్టీయు టిఎస్ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను సోమవారం ధరూర్ జెడ్పీహెచ్ఎస్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవీంద్రబాబు, జిహెచ్ఎం ప్రతాప్ రెడ్డి, సభ్యులు శ్రీధర్, అస్లమ్, రాజశేఖర్ గౌడ, వెంకటేశ్వరమ్మ, రేవతి, రాధరాణి, నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మహా కుంభమేళాకు భారీ ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి...

పనిచేస్తున్నారు. ప్రధాని మోదీ మన్‌కీ బాత్ ప్రోగ్రామ్‌లో దీనిపై మాట్లాడారు. ఐకమత్యానికి మహాకుంభ్ అని మోదీ ఆ ఈవెంట్‌ను వర్ణించారు. మహాకుంభ్ నుంచి తిరిగి వెళ్తూ.. ద్వేష, విభజన భావాన్ని వీడాలని సందేశం ఇచ్చారు. మహాకుంభ్ కా సందేశ్.. ఏక్ హెూ పూరా దేశ్ అని మోదీ అన్నారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే మహాకుంభ్.. వచ్చే ఏడాది జనవరి 13వ తేదీన పౌశ పున్నమి రోజున ప్రారంభంకానున్నది. ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రితో మహాకుంభ్ ముగుస్తుంది. ఆ పవిత్ర సమయంలో నదీ స్నానం చేసేందుకు దేశం నలుమూలల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు ప్రయాగ సంగమం వద్దకు చేరుకుంటారు. ఈ ఏడాది మహాకుంభ్ సమయంలో సుమారు 40 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. కోట్లాది మందికి తగిన రీతిలో ఏర్పాటు చేస్తున్నారు. సుమారు లక్షా 60 వేల టెంట్లను ఏర్పాటు చేశారు. సుమారు లక్షా 50 వేల టెయిలెట్లను నిర్మించారు. దాదాపు 15వేల మంది శానిటేసన్ వర్కర్లు పనిచేయనున్నారు. 1250 కిలోమీటర్ల దూరం పైప్‌లైన్ వేశారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, రెండు వేల సోలార్ లైట్లు, మూడు లక్షల వృక్షాలను ఏర్పాటు చేశారు. సులభ స్నానాల కోసం తొమ్మిది పేవ్మెంట్ ఘాట్లు, ఏడు రివర్‌ఫ్రెంట్ రోడ్డు, 12 కిలోమీటర్ల తాత్కాలిక ఘాట్లను నిర్మిస్తున్నారు. ఏడు బస్టాండ్లను నిర్మిస్తున్నారు. ఆ ప్రాంతాన్ని సర్వాంగ సుందరంగా తీర్చేందుకు స్ట్రీట్ పెయింటింగ్స్ చేస్తున్నారు. గత కొన్నేళ్ల నుంచి ప్రయాగ్‌రాజ్‌లో నదీ పరివాహక ప్రాంతం తగ్గిపోయింది. సుమారు 3200 ఎకరాల నదీ స్థలం ఆక్రమణకు గురైంది. కానీ ఆ స్థలాన్ని తిరిగి చేజిక్కించుకున్న ప్రభుత్వం దాదాపు 4 వేల హెక్టార్లలో ఏర్పాట్లు చేస్తున్నది. ఆర్థిక లావాదేవీలు స్మూత్‌గా సాగేందుకు అనేక ప్రాంతాల్లో బ్యాంకులు, ఏటీఎంలను ఏర్పాటు చేస్తున్నారు. హెల్త్‌కేర్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. వంద బెడ్లతో సెంట్రల్ ఆస్పత్రిని సెటప్ చేస్తున్నారు. రెండు 20 పడకల సబ్ సెంటర్ ఆస్పత్రులను, 25 ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. 125 అంబులెన్సులు అందుబాటో ఉంటాయి. రాయ్‌బరేలీలోని ఎయిమ్స్ వైద్యులు నిత్యం అందుబాటులో ఉంటారు. మతపరమైన అకాడాలకు కూడా ప్రత్యేక టెంట్లను కేటాయించారు.

# మన్మోహన్‌కు శాసనసభ ఘన నివాళి

మొదటి పేజీ తరువాయి...

అంకితం చేసిన గొప్ప వ్యక్తి. ప్రధాని సహా అనేక హోదాల్లో ఉన్నా నిరాడంబరంగా జీవించారు. ఉపాధిహామీ పథకాన్ని అనంతపురం, మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం .2013లో భూసేకరణ చట్టం తెచ్చి నిరుపేదలకు న్యాయం జరిగేలా చేశారు. 2006లో అటవీ హక్కుల చట్టానికి సవరణలు చేసి ఆదివాసీలను ఆదుకున్నారు. ఐటీ రంగంలో శాసించగలుగు తున్నామంటే మన్మోహన్ విధానాలే కారణం. ఆయన తెలంగాణకు ఆత్మబంధువు. 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన నాయకుడు. తెలంగాణ బిల్లులను 2 సభల్లో పాస్ చేయించిన సారథి. ÷నాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. మన్మోహన్ సింగ్ సరళీకృత ఆర్థిక విధానాలతో దేశాన్ని బలమైన శక్తిగా నిలిపారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు, సామాజిక పరిస్థితి అర్థం చేసుకుని చట్టాల ద్వారా ప్రజల్లో ధైర్యం నింపారన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చేపట్టిన ప్రతి పదవికీ వన్నె తెచ్చారని చెప్పారు. పాలనాపరమైన అంశాలను సామాన్యుడూ



తెలుసుకునేలా 2005లో ఆర్టీఐ తెచ్చారని గుర్తుచేశారు. ఆయన తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం దేశ గతినే మార్చేసిందని పేర్కొన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని భట్టి విక్రమార్క చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే విప్లవాత్మక భూసేకరణ చట్టం వచ్చిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. దేశ క్షేమం దృష్ట్యా మన్మోహన్ సింగ్ న్యూక్లియర్ ఒప్పందం కుదుర్చు కున్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. రైతులకు రుణమాఫీ చేసిన తొలి ప్రధాని మన్మోహన్ సింగ్. సోనియా గాంధీ సూచనల మేరకు ఆయన గొప్ప చట్టాలు తెచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నవారు జవాబుదారీగా ఉండాలని సమాచార హక్కు చట్టం తీసుకొచ్చారు. ప్రజల సొమ్ముతో చేసిన పనుల వివరాలు తెలుసుకొనే హక్కు దీని ద్వారా లభించింది. ఆకలి చావులు ఉండకూడదని ఆహార భద్రత చట్టం తెచ్చారు' అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. దేశాభివృద్ధికి మన్మోహన్ సింగ్ అనేక గొప్ప విధానాలు తీసుకొచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తు చేసుకున్నారు. ఆయన సాధారణ స్థాయి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారని కొనియాడారు. మన్మోహన్‌ను ఆర్థికమంత్రిగా అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ఎంపిక చేశారని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు పని కల్పించే ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ తెచ్చారని పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్ పటిష్ఠంగా ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. సామాన్య ప్రజలకు ఆయుధమైన 'ఆర్టీఐ', ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో 'ఆధార్' తెచ్చారన్నారు. మన్మోహన్ సింగ్ హయాంలో రాష్ట్రాల్లో ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేశారని వివరించారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని శ్రీధర్‌బాబు చెప్పారు.

# దేశ ఆర్థిక వ్యవస్థకు దశ, దిశ చూపిన దార్శనికుడు

హైదరాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత ఉదయం): దేశ ఆర్థిక వ్యవస్థకు దశ, దిశ చూపిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆయనపై పీవీ నరసింహా రావు పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయలేదని చెప్పారు. ల్యైసెన్స్ రాజ్, పర్మిషన్ రాజ్, కోటా రాజ్ విధానాలకు మన్మోహన్ స్వస్తి పలికారని తెలిపారు. అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సభ నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. యూపీఏ హయాంలో ఎన్నో కుంభకోణాలు జరిగినట్లు వార్తలొచ్చాయి. కానీ ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్‌పై ఒక్క అవినీతి ఆరోపణ రాలేదని గుర్తుచేశారు. మన్మోహన్ సింగ్ జీవితం దేశ సేవలో ధన్యమైందని చెప్పారు. ఆయన సేవలను గుర్తుంచుకునేలా ప్రభుత్వాలు ఏం చేసినా బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తుందని వెల్లడిరచారు. పీవీ ఖ్యాతిని చాటేలా బీఆర్ఎస్ ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని, స్కిల్ వర్సిటీకి నరసింహారావు పేరు పెట్టాలని ప్రతిపాదించారు. భారత రత్నకు మన్మోహన్ సింగ్ 100 శాతం అర్హులేనని చెప్పారు. ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని బీఆర్ఎస్ కోరుతున్నదని తెలిపారు. గతంలో పీవీకి భారత రత్న ఇవ్వాలని బీఆర్ఎస్ తీర్మానించిందని, దానికి అనుగుణంగా కేంద్రం దేశ అత్యున్నత పౌర పురస్కారం ఇచ్చిందని గుర్తుచేశారు. గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను బాగుచేసేందుకు పీవీ-మన్మోహన్ ద్వయం కృషి చేసిందని వెల్లడిరచారు. 1996లో కాంగ్రెస్ ఓటమికి ఆర్థిక సంస్కరణలూ కారణమని ఓ కమిటీ నివేదిక ఇచ్చిందని, దానిని చూసిన మన్మోహన్ సింగ్ కంటతడి పెట్టారని పేర్కొన్నారు. మన్మోహన్ భౌతికంగా లేకున్నా ఆయన చేసిన సేవలు ఎప్పటికీ ఉంటాయన్నారు. విదేశాల్లోనూ ఆయనకు ఉన్నత ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. వాటికంటే దేశమే ముఖ్యమని చాటిన గొప్ప వ్యక్తి మన్మోహన్ అని చెప్పారు. ఆయన ఎప్పుడూ పదవుల కోసం చూడలేదని, పదవులే ఆయనను వెతుక్కుంటూ వచ్చాయన్నారు. మన్మోహన్ సంతాప తీర్మానాన్ని మండలిలోనూ పెట్టి ఉంటే బాగుండేదని చెప్పారు.

# హైదరాబాద్‌లో సత్య నాదెళ్ల

మొదటి పేజీ తరువాయి...

సత్యనాదెళ్లను కలిశారు. సత్య నాదెళ్ల వ్యక్తిగత పర్యటన కోసం ఇండియాకు వచ్చారు. ఆయన స్వస్థలం హైదరాబాద్. బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో ఉన్న సత్య నాదెళ్ల ఉన్నారు. ఆయనను అధికారికంగా కాకుండా మర్యాదపూర్వకంగా ప్రభుత్వ పెద్దలు కలిసినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ రంగ అభివృద్ధి కోసం సత్యనాదెళ్ల సూచనలు, సలహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగినట్లుగా తెలుస్తోంది. సత్య నాదెళ్ల హైదరాబాద్‌లో చదువుకుని ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లారు. ఆయన తండ్రి యుగంధర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. ఆయన కొంత కాలం క్రితం చనిపోయారు. లో ప్రొ÷ల్ ఇష్టపడే సత్య నాదెళ్ల ఎక్కువ హంగామా చేయరు. హైదరాబాద్ వచ్చిన విషయం తెలియడంతో ప్రభుత్వ పెద్దలు ఆయనను కలవాలని ఆసక్తి చూపించడంతో అంగీకరించినట్లుగా తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ సీఈవోగా అధికారికంగా పర్యటనలకు గతంలో వచ్చారు. అప్పుడు నేరుగా మైక్రోసాఫ్ట్ ఆర్ అండ్ డీకి వెళ్లి ఉద్యోగులతో సమావేశాలు నిర్వహించేవారు. హైదరాబాద్ మైక్రోసాఫ్ట్ .. అమెరికా తర్వాత అతి పెద్ద క్యాంపస్‌ను నిర్మిస్తోంది, డేటా, క్లౌడ్ రంగాల్లో పెట్టుబడులు పెడుతోంది. సత్య నాదెళ్లతో జరిగి సమావేశానికి పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా వెళ్లారు. అలాగే బీఆర్ఎస్ హయాం నుంచి తెలంగాణలో పెట్టుబడులు, ఇతర అంశాల్లో కీలకంగా వ్యవహరించి సీనియర్ అధికారి జయేష్ రంజన్ కూడా వెళ్లారు. చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి వెళ్లారు. సాఫ్ట్ వేర్ రంగంలో తెలంగాణలో తాము చేపట్టబోయే ప్రాజెక్టులు, ఏఐ సిటీ నిర్మాణం, ఫోర్త్ సిటీ వంటి వాటిపై ముఖ్యమంత్రి సత్యనాదెళ్లకు వివరించినట్లుగా తెలుస్తోంది. వాటిని సక్సెస్ ఫుల్ చేయడంలో నాదెళ్ల సలహాలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు.

# న్యూ ఇయర్ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి...

సౌకర్యం కల్పించ నున్నట్లు తెలంగాణ ఫోర్ వీలర్స్ సంఘం ప్రకటించింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. 500 కార్లు, 250 క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయని అసోసియేషన్ తెలిపింది. ప్రజలు మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని, రోడ్డు ప్రమాదాలు జరగకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడిరచింది. నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ మెట్రో రైళ్లు అర్ధరాత్రి వరకు సేవలందించనున్నాయి. డిసెంబర్ 31 సెలబ్రేషన్స్ సందర్భంగా రాత్రి 12.30 వరకు నడవనున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం అర్ధరాత్రి 12.30కి చివరి రైలు స్టేషన్ నుండి బయలుదేరి 1.15 వరకు డెస్టినేషన్ స్టేషన్లో చేరుకోనున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రకటించారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా అర్ధరాత్రి వేడుకలు ఉండటంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు విస్తృతంగా జరిగే అవకాశం ఉండటంతో సేఫ్ గా ఇంటికి చేరుకునేందుకు మెట్రో ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ క్రమంలో.. ప్రయాణికులు మెట్రో రైల్‌లో సేవ్ జర్నీ చేయాలని మెట్రో ఎండీ సూచించారు. మెట్రో రైల్ సేవలను ప్రత్యేక అకేషన్ పండుగలు టైంలో అర్ధరాత్రి వరకు మెట్రో సేవలను పొడిగిస్తున్నట్టు తెలిపారు. మద్యం తాగి మెట్రోలో తోటి ప్రయాణికులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రయాణికులంతా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మెట్రో ఎండీ సూచించారు.

# కాశ్మీర్‌ను కప్పేసిన మంచు దుప్పటి

మొదటి పేజీ తరువాయి...

నడపాలని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇదే సమయంలో సింథాన్ రోడ్, సోన్‌మార్గ్-కార్గిల్ రోడ్, భదేర్వా-చంబా రోడ్‌తో పాటు జిల్లా రాజోరి, పూంచ్ నుంచి షోపియాన్ (కశ్మీర్) వరకు కలిపే మొఘల్ రోడ్‌లు ఇంకా మంచుతోనే ఉన్నాయి. వీటిని ఇంకా తెరువలేదు. వాతావరణం మెరుగుపడిన తరువాత శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలు పునఃప్రారంభించ బడ్డాయి. పర్యాటకులు, ప్రయాణికులు ట్రాఫిక్ విభాగం సలహా ప్రకారం ప్రయాణించాలని సూచించారు. అలాగే నేటి నుంచి రైలు సర్వీసులను పునరుద్ధరించారు. అయితే సోమవారం విస్టాడోమ్ సేవలు రద్దు చేయబడ్డాయి. ఈ క్రమంలో లోయలోని చాలా జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రత సాధారణం కంటే 2 నుంచి 6 డిగ్రీలు తక్కువగా ఉంది. ఆదివారం రాజధాని శ్రీనగర్‌లో గరిష్ట ఉష్ణోగ్రత 4.7 డిగ్రీల నుంచి 4.2 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. పహల్గామ్‌లో 5.8 డిగ్రీలు, గుల్‌మార్గ్‌లో 5.3 డిగ్రీల నుంచి మైనస్ 2.0 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. జమ్మూలో గరిష్ట ఉష్ణోగ్రత 20.5 కాగా, కనిష్ట ఉష్ణోగ్రత 6.1 డిగ్రీల సెల్సియస్‌గా నమోద్కెంది. బనిహాల్‌లో 6.1 డిగ్రీల సెల్సియస్, బాటోట్‌లో 7.9, కత్రాలో 18.0, భదర్వాలో 10.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోద్కెంది. లేహ్ లో గరిష్ట ఉష్ణోగ్రత 0.6 డిగ్రీల సెల్సియస్‌గా నమోద్కెంది. గుల్మార్గ్‌లో పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు సున్నా కంటే తక్కువగా ఉండటం విశేషం.



హత్యకు గురైన లాలుగాని సాయి కుమార్

# తాగిన మైకంలో లేబర్‌ను హత్య చేసిన మేస్త్రీ

బద్వేల్, డిసెంబరు30(ప్రభాత ఉదయం): తాగిన మైకంలో తాపి మేస్త్రీ, లేబర్ లు గొడవ పడిన సంఘటనలో దళిత వర్గానికి చెందిన ఓ లేబర్ హత్యకు గురైనాడు. ఆదివారం రాత్రి 10:16 నిమిషాలకు బుద్వేల్ రజక బస్తీలో ఈ సంఘటన జరిగింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. బుద్వేల్ లో నివాసం ఉంటు మేస్త్రీగా పనిచేసే బుల్లిశెట్టి శ్రీనివాస్(48), అదే ప్రాంతానికి చెందిన దళితవర్గానికి చెందిన లాలుగాని సాయి కుమార్ (32) ఆదివారం కలసి ఒకే చోట పనిచేశారు. అందుకు సాయికుమార్ కు రూ.500లు కూలీ డబ్బులు వచ్చాయి. ఆ డబ్బులు తీసుకుని ఇం టికి వెళ్తానని చెప్పిన సాయికుమార్ క్వార్టర్ మద్యం బాటిల్ కొనుక్కొని కొంచెం త్రాగి మిగతాది ప్యాంటు జేబులో పెట్టుకుని బుద్వేల్ శ్రీ శివాజంనేయ స్వామి దేవాలయం వద్ద నిలబడి కన్నాడు. అక్కడికి వచ్చిన బుల్లిశెట్టి శ్రీనివాస్ తనకు మద్యం బాటిల్ ఇవ్వాలని సాయి కుమార్ ను కోరాడు. దానికి అతడు నిరాకరించడంతో గొడవ మొదలైంది. అక్కడి నుంచి మాట్లాడుకుంటు భారత్ పెట్రోల్ బంకు ముందుకు వచ్చి తిరిగి గొడవ పడ్డారు. ఈ గొడవలో మాటా మాటా పెరగడంతో బుల్లిశెట్టి శ్రీనివాస్ రోడ్డుపైన ఉన్న సిమెంటు మ్యాన్ హోల్ కవర్ తీసుకుని సాయికుమార్ తలపై బాదాడు. దీంతో సాయికుమార్ తలకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108కి సమాచారం అందించి ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వర్గాలు సాయికుమార్ మార్గమద్యలోనే మరణించాడని ధృవీకరించారు. కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో నిందితుడు బుల్లిశెట్టి శ్రీనివాస్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు హత్య కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిం చారు.

# రైతుబంధు ఇవ్వాలన్న కనీస సోయి కాంగ్రెస్‌కు లేదు

మొదటి పేజీ తరువాయి...

విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత లేకపోవడం దారుణమని.. సీఎం రేవంత్ రెడ్డి మహిళా భద్రతపై ప్రత్యేకంగా సమీక్షించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగమంటూ తిరుగుతుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఎప్పుడూ లేనట్లు రెండు పెద్ద ఎన్ కౌంటర్లు జరిగాయని.. తుపాకీ మోతలు ఉండవద్దన్న లక్ష్యంతో పరిపాలన చేసిన వ్యక్తి కేసీఆర్ అని.. ఇవాళ రేవంత్ రెడ్డి శాంతి భద్రతలకు భగ్నం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు మాత్రం విడుదల చేసిందని.. రైతులను నరకయాతన పెట్టడానికి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వం రీసర్వే చేసే ముందు భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భూముల రీసర్వే పేరిట ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరు మీద రాయన్న నమ్మకం ప్రజలకు, రైతులకు లేదని.. కాంగ్రెస్ పై ప్రజలు నమ్మకం కోల్పోయారన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. రాబోయే రోజులు బీఆర్ఎస్‌వేనని.. నిజామాబాద్ జిల్లా అనాథగా మారిందని.. జిల్లా నుంచి కనీసం ఒక మంత్రి కూడా లేరని.. ఎంపీ ఉన్నా లేనట్లే.. ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలకు పవర్ లేదన్నారు. ఓడిపోయిన కాంగ్రెస్ నాయకులే అధికారిక కార్యక్రమాలకు హాజరవుతున్నారన్నారు. నిజామాబాద్‌కు ఆరు నెలల నుంచి పోలీసు కమిషనర్ లేకపోవడం దారుణమన్నారు. ఏడాదికాలంలో ఒక్క రూపాయి కూడా మున్సిపాలిటీలకు ఇవ్వలేదని.. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక కొత్త పని చేపట్టలేదన్నారు. ఎస్సారెస్పీ నుంచి నిజామాబాద్ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు ఇవ్వలేదన్నారు. మేడిగడ్డ విషయంలో కేసీఆర్‌ను బద్నాం చేయాలన్న పిచ్చి ప్రయత్నంతో ఎస్సారెస్పీని ఎండబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ ప్రాజెక్టుల గురించి ప్రభుత్వాన్ని నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. షబ్బీర్ అలీకి నిజామాబాద్‌పై ఆలోచన లేదని, పట్టిలేదన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఇష్టానుసారంగా ఇసుక దందా జరుగుతోందని.. ఇప్పుడు మైనింగ్ శాఖ ఆదాయం తగ్గిందన్నారు. కాంగ్రెస్ నాయకుల ఆదాయం పెరిగిందని.. ఇసుకు దోపిడీని అడ్డుకుంటామన్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కలిపి 3 లక్షల 79 మంది బీఆర్ఎస్ పార్టీ రుణమాఫీ చేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కేవలం 2 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసిందని.. నిజామాబాద్ జిల్లాలో ఇంకా లక్షా 2 వేల మందికి, కామారెడ్డి జిల్లాలో 75 వేల మందికి రుణమాఫీ కాలేదన్నారు. తెలంగాణ యూనివర్సిటీకి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని.. తక్షణమే నిధులు విడుదల చేసి%ూ% వర్సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలని హితవు పలికారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై కమిటీలతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం.. హైదరాబాద్‌లో హైడ్రా పెట్టినట్టు నిజామాబాద్‌లో నిద్రా పెడుతామని పీసీసీ అధ్యక్షుడు చెప్పడం దారుణమన్నారు. బుల్డోజర్‌తో ప్రజల ఆస్తులు కూలగొడుతామని హెచ్చరిస్తున్నారని.. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ప్రజల ఇళ్లపైకి బుల్డోజర్లను తీసుకెళ్తే మేము ఊరుకోబోమని హెచ్చరించారు.

## చైతన్య విలాస్ కాలనీలో గల శ్రీ సీతారామ చంద్ర స్వామీ దేవాలయంలో

# ప్రతి రోజు తిరుప్పావై ప్రవచనాలు



తిరుప్పావై ప్రవచనాలు బోదిస్తున్న వేధ పండితులు టీకేవీఆర్ అభిరామ్..



ప్రవచనాలు వింటున్న భక్తులు..



చైతన్య విలాస్ కాలనీ లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం

బుద్వేల్ డిసెంబరు30(ప్రభాత ఉదయం): అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ చైతన్య విలాస్ కాలనీలో గల శ్రీ సీతారామ చంద్ర స్వామీ దేవస్థానంలో ప్రతి రోజు సాయంత్రం 7 గంటల నుం చి 8 గంటల వరకు తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో నిర్వహిస్తున్న తిరుప్పా వై ప్రవచనాలను వినడానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజ రౌతున్నారు. వేధ పండితులు టీకేవీఆర్ అభిరామ్ చే ఈ ప్రవచనాలను బోధిస్తున్నారు. ధనుర్మాసంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి అల్వార్ ధివ్య ప్రభోద ప్రాజెక్టు ఆద్వర్యంలో తిరుప్పావై ప్రవచనాలు వివరించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్తలు కె.మురళీ, జే.మహేశ్. డి.రాజేష్ కుమార్, డాక్టర్ వేసుదేవరావు, ఆదర్శ్ శుక్లా, పద్మశ్రీ లు తెలిపారు. జనవరి 14వ తేదీ వరకు ఈ ప్రవచనాలు ఉంటాయన్నారు.

**జనవరి 5న పంచామృత అభిషేకం :**

జనవరి 5వ తేదీన ఉదయం 9గంటలకు శ్రీ సీతా రామచంద్ర స్వామీ వారికి పంచామృత అభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. జనవరి 10వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వ దినం సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి ఆలయంలో స్వామీ వారిని దర్శించుకోవడానికి ఉత్తర ద్వార దర్శనం ఉ ంటుందన్నారు. జనవరి 11వ తేదీన కుదారై వ్రత ఫలిత ప్రసాదం కార్యక్రమం ఉంటుదన్నారు. 108 గంగాళాలలో పరమాన్నం ఆరగింపు చేసి భక్తులకు అందజేయడం జరుగుందన్నారు. జనవరి 13న భోగి సందర్భంగా ఉదయం 9 గం టలకు స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు.



ప్రదర్శనలను తిలకిస్తున్న ఉష శ్రీ

## సెయింట్ జోసెఫ్ బాలికల జూనియర్ కళాశాలలో సైన్స్, కామర్స్, సబ్జెక్ట్ ఫెయిర్

బుద్వేల్, డిసెంబరు30 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి సామ దామోదర్ రెడ్డి గార్డెన్స్ ను అనుకుని ఉన్న సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జోసెఫిస్టా సైన్స్, కామర్స్, సబ్జెక్ట్ ఫెయిర్ ను సోమవారం శ్రీ ఫ్రెంచ్ అకాడమీ నిర్వాహకురాలు ఉష శ్రీ, యువ పారిశ్రామిక వేత్త జ్యోత్స్న లు ప్రారంభించారు. సెయింట్ జోసెఫ్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యూసుఫున్నీసా ఆధ్వర్యంలో ఈ జోసెఫిస్టా ఫెయిర్ జరిగింది. కళాశాలకు చెందిన 220 మంది విద్యార్థినీలు 60 ప్రాజెక్ట్స్ ను ఏర్పాటు చేశారు. తమకు ఉన్న సబ్జెక్ట్ లను ఆధారంగా చేసుకుని కొన్ని ప్రాజెక్టులు ఉండగా, పర్యావరణం, వాతావరణ మార్పులు. ప్రజల జీవన విధానాలను వివరించే మరి కొన్ని ప్రాజెక్టులను విద్యార్థినీలు ఏర్పాటు చేశారు.



అరాంఘర్ బృందావన్ హెూటల్ నిర్వాహకులకు జరిమాన విదిస్తున్న మున్సిపల్ సిబ్బంది

## రోడ్డు పైన చెత్త వేశారా.. జరిమాన పడుద్ది

బుద్వేల్, డిసెంబరు30 (ప్రభాత ఉదయం): రోడ్లపైన చెత్త వేస్తే జరిమాన పడుతుంది అని హెచ్చరిస్తున్నారు రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు. అందులో బాగంగా సోమవారం ఆరాంఘర్ చౌరస్తా ప్రాంతంలో హెూటల్ వ్యాపారం నిర్వహిస్తున్న బృందావన్ హెూటల్ నిర్వాహకులకు రోడ్లపైన చెత్త వేశారని చెబుతు రూ. 3వేల జరిమాన విదించారు. ఇక మీదట ఎవరైన రోడ్డు పై చెత్త వేస్తే జరిమాన విధిస్తామని హెచ్చరించారు.



## క్రిస్మస్ పండగ సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్

మల్దకల్, డిసెంబర్ 30(ప్రభాత ఉదయం) మల్దకల్ మండల పరిధిలోని కుర్తి రావల్ చెరువు గ్రామంలో క్రిస్మస్ పండగ సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. గెలుపొందిన వారికి నిర్వాహకులు నగదు బహుమతి అందజేశారు. అయితే మొదటి బహుమతి విజేతకు ఆనంద్ రూ. 3016 తన తండ్రి జార్జి జ్ఞాపకార్థం అందజేశారు. 2వ బహుమతి కృష్ణ రూ. 2016 అందజేశారు.

## ఉద్యోగులు తమ విధుల పట్ల నిబద్ధత చూపించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30(ప్రభాత ఉదయం)జిల్లా పోలీస్ కార్యాలయం తనిఖీలో భాగంగా చీఫ్ ఆఫీస్ నుండి వచ్చిన రాష్ట్ర రైల్వే %ఒ% రోడ్డు భద్రత ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీ) కె .రమేష్ నాయుడు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో బాగంగా జిల్లా లో ఈ సంవత్సరానికి సంబంధించిన క్రైమ్ వివరాలు పరిశీలించారు. జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు సమక్షంలో జిల్లా పోలీస్ కార్యాలయంలోని అన్ని విభాగాలకు సంబంధించిన రికార్డులను సమగ్రంగా పరిశీలించి, అనుసరించవలసిన విధానాలపై పోలీస్ అధికారులకు, సిబ్బంది కి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఐజీ కార్యాలయ సిబ్బంది తో వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకొని వారి తో మాట్లాడుతూ... రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించడం చాలా ముఖ్యం అని , రికార్డుల నిర్వహణలో సరైన విధానాలు పాటించడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని, ఇది బాధ్యతాయుత పరిపాలనకు దోహదం చేస్తుంది అని వివరించారు. ఉద్యోగులు తమ విధుల పట్ల నిబద్ధత చూపించాలనీ ,సిబ్బంది సర్వీస్ కు సంబంధించి ఏలాంటి సమస్యలు తలెత్తకుండా రికార్డు నిర్వహణ ఉండాలనీ,



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

రికార్డుల నిర్వహణలో జాగ్రత్తగా వ్యవహరించాలని , ముఖ్యమైన రికార్డులను డిజిటలైజేషన్ చేసి భద్రంగా వుంచడం అవసరం అని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయ రికార్డుల నిర్వహణ పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టీ.సి ప్రకాష్ స్మారక పురస్కారానికి ఎంపికైన పాత్రికేయులు పవన్ భారతి



బుద్వేల్,డిసెంబరు 30 (ప్రభాత ఉదయం): 2025 జనవరి 2న సీనియర్ పాత్రికేయులు పవన్ భారతి టీ సీ ప్రకాష్ స్మారక పురస్కారాలలో బాగంగా షేకావటి గౌరవ్ అవార్డు అందుకోనున్నారు. రాజస్థాన్ లోని సిమ్లా లో పవన్ భారతి కి ఈ అవార్డు ఇవ్వనున్నారు. రాజస్థాన్లోని నీమ్కా థాణా జిల్లాలో టి.సి ప్రకాష్ స్మారక పురస్కారాన్ని ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు, షేఖావతి సాహిత్య రచయిత, ఐనా-ఎ-షేఖావటీ దినపత్రిక వ్యవస్థాపక సంపాదకుడు దివంగత టి.సి ప్రకాష్ 92వ జయంతి సందర్భంగా సన్మాన కార్యక్రమం షిమ్లా స్పోర్ట్స్ గ్రౌండ్లో నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా టీ.సీ ప్రకాష్ సంస్మరణ వేడుకల సమన్వయకర్త రామానంద శర్మ మాట్లాడుతూ విద్య, వైద్యం, సామాజిక సేవ, న్యాయ, సాహిత్య రంగాల్లో విశేష కృషి చేసిన షేఖావటీతో పాటు హర్యానా ఢిల్లీ రాజస్థాన్కు చెందిన వందలాది మంది ప్రతిభావంతులు, రచన, జర్నలిజం, పర్యావరణం మరియు ఇతర రంగాలు, గౌరవించ నున్నట్లు తెలిపారు. దీని కోసం, భారతదేశం నలుమూలల నుండి ప్రతిభావంతులను ఆహ్వానించామన్నారు. ఇటీవల హైదరా బాద్ (రాజేంద్రనగర్) అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన హిందీ భాషా స్వతంత్ర జర్నలిస్ట్, రాజస్థాన్లోని నాల్పూర్ వలస వచ్చిన పవన్ భారతి (ఆగర్వాల్) కి జర్నలిజం, సామాజిక రంగం లో అతను చేసిన ప్రత్యేక కృషికి "షేఖావటీ గౌరవ్ అవార్డు" లభించనుంది.. గతంలో రాజస్థాన్లోని ఝుంఝును, నీమ్కా థాణా జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో జర్నలిజం, సామాజిక సేవలో పవన్ భారతి చేసిన అంకితభావం ఎప్పటికీ మరువలేనిది.

## పీజేపీ క్యాంపులోనే గద్వాల కోర్టు సముదాయం నిర్మించాలి

### గద్వాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు రఘురామిరెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30(ప్రభాత ఉదయం) గద్వాల జిల్లా కోర్టు సముదాయాని అనంతపురం గుట్టలలో నిర్మించకుండా పి.జె.పి. క్యాంప్ లోనే నూతన జిల్లా కోర్టు సముదాయం ఏర్పాటు చేయ్యాలని గద్వాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు రఘురామిరెడ్డి, న్యాయవాదులు డిమాండ్ చేశారు. గద్వాల కోర్టు సముదాయాని అనంతపురం గుట్టలలో తరలించడాని నిరసిస్తూ గద్వాల కోర్టు ముందు న్యాయవాదులు గత 13 రోజుల నుంచి నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం దీక్ష శిభిరంలో ఏర్పాటు చేసిన. విలేకరుల సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అర్.రఘురామిరెడ్డి, సభ్యులు, న్యాయవాదులు మాట్లాడుతూ.... 2023న చీఫ్ జస్టిస్ మరియు పార్టులీయె జడ్జి సూరెపల్లి నంద, లా సెక్రటరీ నూతన జిల్లా కోర్టు సముదాయాన్ని పి.జె.పి. క్యాంప్ లోనే ఏర్పాటు చేయ్యలని బార్ అసోసియేషన్ తరపున వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. ప్రతిరోజు సోషల్ మీడియాలో, పత్రికలలో న్యాయవాదులు కొందరు అనంతపురం గుట్టల స్థలంను అంగీకరించి న్యాయమూర్తుల సమక్షములో స్థల పరిశీలన చేసినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారు విమర్శించారు. కాని మెజారిటి న్యాయవాదులు అక్కడ నూతన కోర్టు సముదాయంను కట్టడానికి వ్యతిరేకిస్తున్నారన్నారు. జస్టిస్ సూరేపల్లి నందా పోర్ట్పోలియ జడ్జ్ స్థల పరిశీలన చేయించి అనంతపురం గుట్టలలో నూతన జిల్లా కోర్టు సముదాయంను కట్టడానికి యోగ్యంగా లేదని 2023 సంవత్సరంలోనే న్యాయవాదులకు తెలియజేశారన్నారు. ప్రజాస్వామ్యంలో ఒక అంశము పట్ల బిన్నాబిప్రాయంలు రావడం సహజమన్నారు. మెజారిటీ సభ్యులు దేనిని అంగీకరిస్తారో ప్రభుత్వం దానికి ఆమోదం తెలియజేస్తుందని గుర్తు చేశారు. ప్రభుత్వ పెద్దలను ఒప్పించడం, లేకపోతే పోరాటాల ద్వార ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకుని వచ్చి ప్రజలకు ఆమోదయోగ్యంమైన వాటిని సాదించటం, నిత్యం జరుగుతుంటాయన్నారు. కాని గద్వాలలో విరుద్ధంగా వర్గాలు మరియు వర్గ విబేదాలు అని తప్పుడు ప్రచారం చేస్తు సమాజంలోని ప్రజలను గందరగోళపరచడం న్యాయవాదులైన మాకు బాద కలిగించిందన్నారు. గతంలో ప్రజల సొమ్ముతో నీటిపారుదల శాఖ కోసం 60.13 ఎకరాల భూమి ప్రభుత్వం సేకరించడం జరిగిందన్నారు. ఇందులో నూతన కలెక్టర్ కార్యాలయం, యస్.పి. కార్యాలయము,




పోలీసు పెరేడ్ గ్రౌండు కార్యాలయాలు నిర్మించారన్నారు. మిగతా 11-30 ఎకరాల స్థలంలో పాత కలెక్టర్ కార్యాలయం, సివిల్ సప్లయిస్ కార్యాలయం, లేబర్ ఆఫీసులు నడుస్తున్నట్లు ఈ కార్యాలయాలు కూల్చడానికి సిద్ధంగా వున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి లకు ఇచ్చిన నివేదికలో పేర్కొన్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఆర్.డి.ఓ. కార్యాలయము, కె.యల్.ఐ. క్యాంపు తదితర కార్యాలయాలు వాటి చుట్టు స్థలంలు నిరూపయోగంగా ఉన్నాయన్నారు. పి.జె.పి క్యాంపు దగ్గర స్థలం కేటాయించమని ఆందోళన చేస్తుంటే పోటిగా కొంతమంది న్యాయవాదులు అనంతపురం గుట్టలలో అనువుగా వుందని విరుద్ధమైన ప్రకటనలు చేయ్యటం వింతగా ఉ ందన్నారు పి.జె.పి. క్యాంపులో వున్న 11-30 ఎకరాల స్థలంలో నూతన జిల్లా కోర్టు సముదాయంను కట్టడం వలన ప్రజలకు ఉపయోగకరంగా వుంటుందన్నారు. కాని కొంత మంది న్యాయవాదులకు పి.జె.పి. క్యాంపులో కట్టడం వలన వచ్చే నష్టం ఏమిటి, ఇది ఎవ్వరికి అర్థం కాని విషయం అని, ప్రజలు అందరు గమనిస్తున్నారన్నారు.ఇప్పటికే ఈ విషయంపై ప్రజాప్రతినిధులను, నాయకులను కలిసి పి.జె.పి. క్యాంపు కార్యాలయములోనే నూతన జిల్లా కోర్టు సముదాయంను నిర్మించాలని కోరడం జరిగిందన్నారు.గతంలో బార్ అసోసియేషన్ గద్వాల నుండి ఎలాంటి అంగీకారం ఇవ్వలేదని, ఇది ప్రజల కొరకు చేస్తున్న పోరాటం అని, ఇంతవరకు మాకు మద్దతునిచ్చిన వివిధ రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజలు, నాయకులకు వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బండ్లగూడ ప్రసాద్ - కవిత లు

## హెల్ప్ ఆన్ వీల్స్ ఆద్వర్యంలో అన్నదానం

బుద్వేల్, డిసెంబరు30 (ప్రభాత ఉదయం): హెల్ఫ్ ఆన్ వీల్స్ ట్రస్టు ఆధ్వర్యంలో బుద్వేల్ లోని రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం పక్కన సోమవారం ఆ సంస్థ నిర్వాహకులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు బండ్లగూడెం ప్రసాద్, కవిత ల నేతృ త్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మూడు నెలలుగా నెలలో ఒక సారి హెల్ప్ ఆన్ వీల్స్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం చేస్తు వస్తున్నారు. గతంలో బుద్వేల్, పీడీపీ చౌరాస్తాలో ని బస్సు స్టాప్ ల వద్ద తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రయాణికులు కూర్చోవడానికి సిమెంటు కుర్చీలు ఏర్పాటు చేయడం జరిగిందని బండ్లగూడెం ప్రసాద్ తెలిపారు. నగరంలోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఆవరణలో రోగుల బందువులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రోడ్డున పోయే వారికి ఒక పూట అన్నం పెడితే పుణ్యం వస్తుందనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కోరని కుమార్, అప్పారెడ్డిగూడెం మహేం దర్, బండ్లగూడెం నరేందర్. బండ్ల కెవిన్, గుంటి సురేశ్ మాదిగ, ప్రమోద్ గజ్జల లు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్తు లేని ప్రాంతాలు

బండ్లగూడ, డిసెంబర్ 30(ప్రభాత ఉదయం) కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో మంగళవారం మరమ్మత్తుల నిమిత్తం పెద్ద సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ తెలిపారు. ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 2 వరకు రాక్ చర్చ్ ఫీడర్ పరిధిలో శ్రీ సాయి కాలనీ, ప్రభుత్వ పాఠశాల, రాఘవేంద్ర కాలనీ, ఫైన్ ఆర్ట్స్ కాలనీ, ఎన్ఆర్ఐ టౌన్షిప్, రాధా రియల్టీ, వివేకానంద కాలనీ, యాదాద్రి కాలనీ, ఓమ్ నగర్ కాలనీ, 1 %ఒ% ఎన్క్లావ్, 1 సిఎల్ విల్లాస్, పూజ విల్లాస్, రాక్ చర్చి %ఒ% కృతి విల్లాలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతా ఏముంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## ప్రజావాణికి 65 ఫిర్యాదులు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30(ప్రభాత ఉదయం)ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశం హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం



ప్రజలనుండి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోష్

మొత్తం (65) ఫిర్యాదులు అందాయని, వచ్చిన దరకాస్తులను పెండింగ్ ఉ ంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు నర్సింగ్ రావు,లక్ష్మి నారాయణ,వివిధ శాఖ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు



సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న ఉపాధ్యాయులు

## సాంఘీక శాస్త్ర టాలెంట్ పోటీలు

బుద్వేల్ డిసెంబరు 30 (ప్రభాత ఉదయం):రాజేంద్రనగర్ మండల స్థాయి సాంఘీక శాస్త్ర టాలెంట్ టెస్ట్ ను సోమవారం మైలార్దేవుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిం చారు. ఈ పరీక్షలలో ఆంగ్ల మాద్యమంలో కార్తీక్, అదిత్యకుమార్, రాగ భవ్య లు జిల్లా స్థాయికి ఎంపికైనారు. తెలుగు మీడియంలో రాజ్ కుమార్ , భువనేశ్వరీ, శివ త్రివేణీలు జిల్లా స్థాయికి ఎం పికైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ, భవిష్యత్తులో జరిగే పోటీ పరీక్షలకు ఇప్పటి నుంచే విద్యార్థులను సిద్ధం చేయడం సంతోషకరమన్నారు. సాంఘీక శాస్త్ర ఫోరం కమిటీ సభ్యులను ఆయన అభినం దించారు. జిల్లా స్థాయి కి ఎంపికైన విద్యార్థులు బాగా చదివి రాష్ట్ర స్థాయికి ఎంపికై రాజేం ద్రనగర్ మండలం పేరును ముందు వరుసలో నిలపాలన్నారు. జిల్లా స్థాయి కి ఎంపికైన విద్యార్థులకు శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సీహెచ్ అంజయ్య సహకారంతో బహుమతులను అందజేశారు. ఈ పరీక్షలలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు, సాంఘీక శాస్త్ర ఉ పాధ్యాయులు పాల్గొన్నారు. ఈ పరీక్షను రంగారెడ్డి జిల్లా ల సాంఘీక శాస్త్ర ఫోరం, రాజేంద్రనగర్ మండల సాం ఘీక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మైలార్దేవుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సాంఘీక శాస్త్ర ఫోరం ప్రధాన కార్యదర్శి ఎ. జంగయ్య, రాజేం ద్రనగర్ మండలం సాంఘీక శాస్త్ర ఫోరం కన్వీనర్ ఆర్ అనురాధ, మధుకర్ రెడ్డి , ప్రభాకర్, సీతయ్య, రేణుక, జనార్ధన్ చారి, సీహెచ్ అంజయ్య, జోత్స్న, ప్రసన్న లక్ష్మీ, రాజు, భారతి లు పాల్గొన్నారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక



శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో అమావాస్య పూజలు చేస్తున్న సీనియర్ నాయకులు ఎం భీమ్ రెడ్డి

## శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న కొత్తకోట మండలం సీనియర్ నాయకులు మూలమల్ల భీంరెడ్డి

కొత్తకోట, డిసెంబర్ 30(ప్రభాత ఉదయం) అమావాస్య సందర్భంగా శ్రీ కురుమూర్తి స్వామిని మాజీ మార్కెట్ చైర్మన్ రాజేశ్వరమ్మ భీమ్ రెడ్డి కుటుంబ సభ్యులు విక్రమ్ సింహారెడ్డి ,విహారిక, దేవస్థాన కమిటీ డైరెక్టర్ బాదం వెంకటేష్ దర్శించుకున్నారు.



శ్రీ కోటి లింగేశ్వర స్వామికి అభిషేకం చేస్తున్న భక్తులు

## వైభవంగా కోటిలింగేశ్వర స్వామికి అన్నాభిషేకం

కొత్తకోట, డిసెంబర్ 30(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో సోమవారం మాసశివరాత్రి పురస్కరించుకుని శ్రీకోటిలింగేశ్వరస్వామివారికి అన్నాభిషేకం అర్చకుల వేదమంత్రాలతో వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో శ్రీకోటిలింగేశ్వరస్వామివారి అన్నాభిషేకంలో పాల్గొని స్వహస్తాలతో అభిషేకంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందచేశారు.



## శ్రీశ్రీశ్రీ భూతనాథ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి రూ.50,116/- విరాళం

కొత్తకోట, డిసెంబర్ 30(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణంలో అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో జాతీయ రహదారికి అనుకుని అయ్యప్ప జంక్షన్ లో నిర్మిస్తున్న శ్రీ భూతనాథ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి హైదరాబాద్ లోని నిజాంపేట విశ్వశాస్త్ర ధార్మిక సేవాసమితి తరపున వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ రాఘవేంద్ర శర్మ , ప్రధాన కార్యదర్శి శివకుమార్ రెడ్డి , కమిటీ సభ్యులు మణి వంశీ , రామకృష్ణ రెడ్డి , నారాయణ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , రామన్ గార్లు కొత్తకోట శ్రీ అయ్యప్ప సేవాసమితి కమిటీ సభ్యులకు రూ 50,116/- విరాళాన్ని అందజేశారు ఈ సందర్భంగా శ్రీ అయ్యప్ప సేవాసమితి కొత్తకోట , మధనాపురం మం' శాఖ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు శ్రీ జోషి రవికాంత్ శర్మ , విశ్వనాథం గంగాధర్ , వేముల సుధాకర్ రెడ్డి , భాస్కర్ రెడ్డి , రవి రెడ్డి , రాజవర్ధన్ రెడ్డి , యాది రెడ్డి , కరెంట్ అంజి లను శాలువాతో సన్మానించి ధన్యవాదాములు తెలిపారు.



## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చెయ్యాలి

### వామపక్ష పార్టీలు సీపీఎం, సీపీఐ డిమాండ్

కూకట్‌పల్లి,డిసెంబర్ 30 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధి, బాలానగర్ మండలం లోని శ్రీ శ్రీ నగర్ మెయిన్ రోడ్ లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ,సీపీఎం కూకట్ పల్లి కార్యదర్శి ఎం. శంకర్ లు పులా మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను కేంద్ర మంత్రి పదవి నుంచి భర్తఫ్ చెయ్యాలని అన్నారు. పీడిత వర్గాల ప్రజలకోసం తన జీవితాన్ని త్యాగం చేసిన అంబెద్కర్ ను తను రాసిన రాజ్యాంగ విలువలతో కేంద్ర మంత్రి పదవి అనుభవిస్తు అదే పార్లమెంట్ సాక్షిగా అంబెద్కర్ ని హేళన చెయ్యడం అంటే రాజ్యాంగ విలువలను హేళన చెయ్యడమే అని ప్రశ్నించారు. బ్రాహ్మణ ఆధిపత్య భావజాల అవశేషాలను సతిసహాగమనం లాంటి భావజాలాన్ని బలపర్చడమే బీజేపీ విధానాం అని అన్నారు. రాజ్యాంగాన్ని తీసేసి ఆ స్థానంలో బ్రాహ్మణ ఆధిపత్య బావా జాలం అయినా మనువాదాన్ని తీసుకురావాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తులు చూస్తున్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు చారి, పి.శంకర్,నర్సింహా, రాములు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ శ్రీనివాసరావు హౌసింగ్ బోర్డ్ ప్రభుత్వ స్థలం కబ్జా చేయలేదా? ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు సిద్ధమా?

**అక్రమ నిర్మాణాలు చేపడుతూ అభివృద్ధిపై ప్రశ్నిస్తావా?**
**హౌసింగ్ బోర్డ్ స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టి కోట్లాది రూపాయలు సంపాదించింది మీరు కాదా...?**
**లోపాయికారిగా బిఆర్ఎస్ కు ఓట్లు వేయించిన చరిత్ర కార్పొరేటర్ మందాడిది...**
**బహిరంగ చర్చకు సిద్ధమా?**



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కూకట్‌పల్లి,డిసెంబర్ 30 (ప్రభాత ఉదయం) అభివృద్ధిపై అధికారులకు వినతిపత్రం సమర్పిస్తున్న కెపిహెచ్బి (114) డివిజన్ కార్పొరేటర్ బిఆర్ఎస్ సమయంలో అభివృద్ధిపై ఎందుకు ప్రశ్నించలేదని తమ్మినేని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. తెలుగుదేశం కార్పొరేటర్ గా గెలుపొంది 2018 సార్వత్రిక ఎన్నికల్లో మహా కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన నందమూరి సుహాసిని కి మోసం చేసింది మందడి శ్రీనివాసరావు కాదా అని ప్రశ్నించారు. లోపాయికారికంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో చేతులు కలిపి ఆమెను ఓడించడంలో ప్రధాన పాత్ర పోషించారు. దాంతో నందమూరి సుహాసిని కి సమాధానం చెప్పలేక మందడి శ్రీనివాసరావును ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బిఆర్ఎస్ పార్టీలోకి తీసుకొని టికెట్ ఇచ్చి కార్పొరేటర్ గా గెలిపించుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. పిడికిటి గోపాల్ చౌదరి మాట్లాడుతూ స్థానిక కార్పొరేటర్ గా ఉంటూ హౌసింగ్ బోర్డ్ కు చెందిన స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టి అపార్ట్మెంట్ ఫ్లాట్స్ విక్రయించారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 100% అభివృద్ధి పనులు పూర్తయ్యాయని ప్రకటనలు ఇచ్చిన మీరు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలు గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. హౌసింగ్ బోర్డు ప్రభుత్వ స్థలంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు నిర్మించిన అక్రమ నిర్మాణం గురించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ప్రజల ఆస్తులను కాపాడాల్సిన ప్రజాప్రతినిధి ఏకంగా హౌసింగ్ బోర్డ్ స్థలం కబ్జా చేసి అక్రమ నిర్మాణం నిర్మించడం అంటే కంచె చేనును మేసిన చందంగా ఉందన్నారు. దమ్ముంటే మందడి శ్రీనివాసరావు హౌసింగ్ బోర్డ్ ప్రభుత్వ స్థలం కబ్జా చేయలేదా? ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. భవిష్యత్తులో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆక్రమణలు ప్రజల ముందు పెడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి బ్లాకు అధ్యక్షురాలు సంధ్య, ఏఎంసీ డైరెక్టర్ కోకిలగడ్డ ఫణి కుమార్, డివిజన్ అధ్యక్షురాలు రజిత, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు డి రంగస్వామి, పొన్నం సాయి తేజ, మహిళ నాయకురాలు థర్డ్ ఫేస్ రేణుక, ఫోర్త్ ఫేస్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి నిర్లక్ష్యం చేయకూడదు

### ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



కూకట్‌పల్లి,డిసెంబర్ 30 (ప్రభాత ఉదయం) ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ ఆరోగ్యపరమైన చెకప్ చేయించుకోవాలని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. ఫతేనగర్ డివిజన్ ఇందిరాగాంధీ పురంలో రాయి అఫ్ జాయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన మెగా హెల్త్ క్యాంప్ ను కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంప్ లో దాదాపు 200 మంది ప్రజలు తమ యొక్క బీపీని, షుగర్, క్రియాటిన్ టెస్ట్ ని చేపించుకున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలు 100, 200 రూపాయల కొరకు వారి యొక్క ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారని అన్నారు. హెల్త్ క్యాంపులు పెట్టడం ద్వారా ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్న పేద ప్రజలకు నెల నెలకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని, నిర్వాహకులు చెప్పడంతో వారిని కార్పొరేటర్ అభినందించారు. ప్రతి ఒక్కరు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జాకిర్ ఇందిరా గాంధీ పురం నాయకులు గౌస్ అన్వర్ శౌకత్ కైసర్ అస్మాత్ అఫ్జల్ బద్రి శంకర్ ఉదయ్ ముదిరాజ్ లల్లు పాల్గొన్నారు.

## మోడ్రన్ దోబీ ఘాట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి,డిసెంబర్ 30 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కె పి హెచ్ బి కాలనీ రోడ్ నెంబర్ వన్ లో ఉన్న దోబిఘాట్ ని కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దోబిఘాట్ ను అత్యాధునిక హంగులతో మోడ్రన్ దోబిఘాట్ గా తీర్చిదిద్దేందుకు తలపెట్టిన పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని, నాయి బ్రాహ్మణ సంఘ భవనం అభివృద్ధి నిర్మాణ పనులను మరియు నాలా (రిటైనింగ్ వాల్) ప్రహరీ గోడ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి అధికారులు డిఈ శంకర్, ఏఈ శ్రీనివాస్, రజక సంఘం సభ్యులు, నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో అమావాస్య పూజలు



పాగుంటా శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణోత్సవం..



పెద్ద చింతరేవుల శ్రీఆంజనేయ స్వామి ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30(ప్రభాత ఉదయం)జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు ఆలయాల్లో అమావాస్య ప్రత్యేక పూజలు సోమవారం ఘనంగా జరిగాయి. కేటిదొడ్డి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంటా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం, ధరూర్ మండలం చింతరేవుల శ్రీఆంజనేయ స్వామి ఆలయం , మల్దకల్ శ్రీస్వయంభూ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయం, బీచుపల్లి శ్రీఆంజనేయ స్వామి ఆలయం తదితర ప్రసిద్ధ ఆలయాల్లో సోమవారం అమావాస్య సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. భక్తు లు అఖండ భజనలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కేటిదొడ్డి, ధరూర్ మండల కేంద్రంతో పాటు, పరిసర గ్రామాల ప్రజలు, కర్ణాటక ప్రజలు పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, చింతరేవుల ఆంజనేయస్వామి స్వామి వార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆలయాల్లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### కన్నుల పండువగా స్వామీ వారి కళ్యాణోత్సవం


కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంటా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా కొనసాగింది. సోమవారం తెల్లవారుజాము నుంచే ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం ప్రాతఃకాల పూజలు, అభిషేకం, దీక్షా హెూమం, శాంతిహెూమం, పూర్ణాహుతి, చక్ర స్నానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంత రం అలివేల మంగ సమేత లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మహామంగళ హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. దర్శించుకున్న అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతోపాటు అన్నదానం నిర్వహించారు.

## ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

### కొత్తకోట సర్కిల్ ఇన్ స్పెక్టర్ రాంబాబు



కొత్తకోట, డిసెంబర్ 30(ప్రభాత ఉదయం) కొత్తకోటలో ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపు కోవాలని కొత్తకోట సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎం రాంబాబు ప్రజలకు సూచించారు. సోమవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ...మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. రాత్రి 12 తర్వాత మద్యం సేవించి వాహనాలపై తిరగడం,డిజేలు నిర్వహించడం నిషేధం అన్నారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదన్నారు. కొత్తకోట తో పాటు వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేర్, శ్రీరంగాపూర్, పెద్దమందడి, ఖిల్లాఘనాపూర్ నాలుగు మండలాల పోలీస్ స్టేషన్ల స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు ఉంటాయన్నారు.తల్లిదండ్రులు పిల్లలతో కుటుంబ సమేతంగా ఇంట్లోనే వేడుకలు జరుపుకోవాలని ఆయన సూచించారు.



## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

### ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం అందించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 30(ప్రభాత ఉదయం) గద్వాల్ మండలం అనంతరం గ్రామలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం యూత్ కాంగ్రెస్ గద్వాల్ జిల్లా అధ్యక్షులు ఆర్.తిరుమలేష్, జిల్లా ప్రధానకార్యదర్శి కె.యం. ఆర్.యేసు ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులను వారు మర్యాద పూర్వకంగా కలిసి స్కూల్ కు సంబంధించి పలు అంశాలు చర్చించారు. స్కూల్ లో మౌళిక వసతులు, ఇతర సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు.అనంతరం తరగతి గదులోకి వెళ్లి విద్యార్థులతో విద్య బోధనాలు ఎలా జరుగుతున్నాయి,విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందో లేదో వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మంచి చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ గద్వాల్ మండల్ అధ్యక్షులు కోళ్ల నర్సింహులు, మల్దకల్ మండల్ వైస్ ప్రెసిడెంట్ జగదీష్, అరబ్ రహీం జబ్రీ యూత్ కాంగ్రెస్ గద్వాల్ తాలూకా వైస్ ప్రెసిడెంట్,కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ గద్వాల్ మండల్ అధ్యక్షుడు, అనంతపురం రాజారెడ్డి, కురువ రాముడు, అబ్దుల్ జలీల్, ఇమాన్యుయల్, సి.సురేంద్ర, భాస్కర్, శివరాం, అజిగల్ శ్రీను, గోపాల్, ఆంజనేయుల, బోయ వాల్మీకి జిల్లా అధ్యక్షుడు కావలి సురేష్, పర్శ, వెంకటేశ్వర రెడ్డి, బి కే లక్ష్మణ్, కృష్ణ, కురువపల్లి కృష్ణ, శంకర్ యాదవ్, ఆదర్శ యూత్ అధ్యక్షులు రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు..



గ్రేటర్ కమిషనర్ ఇలంబర్తికి సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజ్గిరి, డిసెంబర్ 30 (ప్రభాత ఉదయం) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో కమీషనర్ కె. ఇలాంబరితి తో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమావేశమై మల్కాజిగిరి నియోజకవర్గ రెండు సర్కిళ్ల పరిధిలోని సమస్యల పై చర్చించారు. మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని 7 కాలనీల స్టార్మ్ వాటర్ డ్రైన్ సమస్య పరిష్కరించాలని, మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని శ్రీదాం కాలనీలో సమస్యాత్మకంగా మారిన వరద నీటి ముంపును నివారించేందుకు బాక్స్ డ్రైన్ నిర్మించాలని,అల్వాల్ డివిజన్ పరిధిలో ఫైర్ స్టేషన్ నిర్మాణం కోసం గ్రామకంఠం స్థలాన్ని కేటాయించాలని, మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది డివిజన్ల డ్రైనేజీలు సి.సి రోడ్లను కమ్యూనిటీ హాళ్లను నిర్మించేందుకు నిధులు కేటాయించాలని కమిషనర్ ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా, మల్కాజిగిరి నియోజకవర్గానికి మాత్రం నిధులు కేటాయించడంలో విఫలమయ్యారని, ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని యుద్ధప్రాతిపదికన నిధులు సమకూర్చి, పనులు ప్రారంభించాలని, రెండు బడ్జెట్ సమావేశాలు జరిగాయి కానీ,నిధులు అందడం లేదని, ఇదే సమస్యల పై గతంలో ఉన్న ఇద్దరు బల్దియా కమిషనర్లకు వినతిపత్రాలు అందజేసి సమస్యల తీవ్రతను వివరించానని,ఇప్పుడు మీకు కూడా ఇస్తున్నానని దయచేసి చొరవ తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే ప్రజలు హర్షిస్తారని కమిషనర్ తో బేటిలో అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి, డోలి రమేష్, అనిల్ కిషోర్ , విజయ్ శేఖర్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.